# చేతికి దొరికిన పుష్పం

రచన :
శ్రీ కె. వి. రమణ

సంఘాన్ని చూస్తే వొళ్లు మండుకొస్తుంది. కాగడా తీసుకువెళ్లి తగలెడుదామన్న బుద్ధిపుడుతుంది. కాని నేనుకూడా సంఘంలో వొకవ్యక్తినే దానికి నింపంటిస్తే నాకుకూడా అది అంటుకుని భగ్నంచేస్తుంది. సంఘం చేసే అకృతాలనూ, అదితలంచే వివిదార్థాలనూ సహించి పూరుకోవాల్సి వస్తుంది.

ఆరోజు కాలేజీ శలవు, సంధ్యా సమయమైంది. దినకరుడు భూకార్షాలయంలో పనిచేసి పనిచేసి రక్తిమను దాల్చాడు. ఏదైనా హృదయానందకరమైన చిత్రానికి పోవాలనిపించింది. ఆ తలంపు రావటమే తడవుగా అంతవరకూ చదువుతున్న శరత్ బాబు 'చరిత్రహీనులు' ప్రక్కన పెట్టేశాను. టోయలిట్ అయి డ్రెస్ వేసుకుని బయలుదేరేసరికి ఆరున్నరగంటలయింది. మెల్ల మెల్లగా చీకటిపడసాగింది, సూర్యుడు అదృశ్యుడు కాసాగాడు.

త్వరగా సినిమాహాలు దగ్గరకు చేరుకుని టికట్టు తీసుకుని లోపలికి వెళ్ళాను. అప్పటికే రెండవగంట కొట్టటం చేత విద్యుద్దీపికలు ఆర్పివేశారు. ఎక్కడ ఖాళీలు సీటు వున్నదో కనపడటంలేదు. ఇంతలో సినిమాహాలు తాలూకు వొకవ్యక్తి వచ్చి ఒకచోటకుతీసుక వెళ్ళి అన్నాడు- 'వొక్క సీటు ఖాళీగావుంది, కూర్చోండి'. ఇలా అని అతడు అక్కడినుండి వెళ్ళిపోయాడు.

నేను సందిగ్ధంలో పడ్డాను - కూర్చోవటమా, మానేయటమా అని. అతడు చూపినసీటు వొక అందమైన యువతిప్రక్కనుంది. నేను అంతముందు ఎప్పుడూ యువతులప్రక్కన కూర్చునివుండలేదు. చీకటిగావుంది. ఇంకా చిత్రం ప్రదర్శించటంలేదు. స్లయిడ్సు వేస్తున్నారు. నా వెనుకభాగంనుండి అప్పుడే విసుగును ప్రదర్శించేధ్వనులు వినిపిస్తున్నాయి. ఆయువతిముఖం యింతకుముందు టార్చిలైటు వెలుగులో చూశాను. కాని యిప్పుడామె వదనంలోని భావాల్ని గ్రహించడంఅసంభవం. సందిగ్ధంతో ఆసీటులో కూర్చున్నాను.

చిత్రం ప్రదర్శించడం ప్రారంభనుయింది. కొద్దిసమయం గడచిపోయింది. చిత్రంలో ఒక దృశ్యంచూసిన తరువాత నాహృదయం దహించుకుపోయింది. ఏఅవమానమయితే నేను రెండు సంవత్సరాల క్రిందట పొందానో- అటువంటిదే దృశ్యం మరలా యీ చిత్రంలోచూసి హృదయం కరిగి కన్నిళ్ళయి, కనుకొలకుల్లోనికివచ్చి, ఎవరైనా చూస్తారేమోనని భయంతోనేమో ఆగిపోయాయి. కాని కన్నీళ్ళు కనుకొలకులనుండి జారి జాలుగా ప్రవహించటానికి యిక ఎంతోసేపు పట్టదు. ఆదృశ్యాన్ని యిక అట్టే చూడలేక, లేచి వెనువెంటనే యింటికి తిరిగివచ్చేశాను. ఎప్పుడూ అవమానం పొందనివాడు జీవితంలో దురదృష్టవశాత్తు అకారణంగా అవమానం పొందితే అది మరువలేడు. మరచిపోవటానికి ప్రయత్నిస్తాడు. కాని దానికి సంబంధించినఘటన విన్నా, కన్నా మరల ఏంచేస్తున్నారో చూడనంతగా దుఃఖం అతని అనుభూతిలోకి వస్తుంది.

* * *

రాత్రి హృదయం ఎంతోహద్దునిమీరి వ్యధనొందింది, చాల సేపటివరకు నిద్రపట్టలేదు. నిద్రపోవటానికి ప్రయత్నించాను. విద్యుద్దీపికలు ఆర్పివేశాను. దుప్పటి తలనిండుగా కప్పుకున్నాను. ఎంతగా ఆ అవమానకరమైన సంఘటన మరిచి పోదామని ప్రయత్నించానో అది అంత సన్నిహితంగావచ్చి శరీరాన్ని చీల్చుకుని హృదయంలోనూ, మస్తిష్కంలోనూ ప్రవేశించి అంతగా కలిచివేస్తుంది. ఎలాగో తెల్లవారుతుందనగా నిద్రపట్టింది.

ఎవరో తలుపు తడుతున్నట్లు శబ్దం వినగానే తలుపు వద్దకు వెళ్ళి అన్నాను—'ఎవరు?'

'నేను, కొద్దిగా తలుపు తీస్తారా?'—ఎవరిదో స్త్రీ కంఠం వినపడింది.

నాకు జ్ఞాపకమున్నంతవరకూ ఏ స్త్రీతోనూ పరిచయంలేదు. సందేహం నివృత్తికోసం అడిగాను.

'నేనంటే, ఎవరు? పేరేమిటో చెప్పండి.'

'నాపేరు నిర్మలండీ. కొద్దిగా పనుండి వచ్చాను శ్రమ అనుకోకుండా తలుపు తీస్తారు?'

ఇక తలుపు తీయక తప్పలేదు. తలుపు తీసేసరికి ఎదురుగుండా వొక స్త్రీ మూర్తి నిలబడివుంది. ఆమెను ఎక్కడో చూసినట్లనిపించింది. అప్పటికే సూర్యుడు పరుగెత్తి పైకి వెళ్ళిపోతున్నాడు. ఆమెను ఎక్కడ చూశానా అనే ఆలోచనలో పడ్డాను.

'క్షమించండి, మీ పేరేనా రమణ?'

నేను ఆశ్చర్యపోయాను, పరిచయంలేని ఒక స్త్రీ నా పేరు చెప్పిందంటే ఆశ్చర్యం కలుగదూ?

'అవునండీ, నా పేరు మీకెలా తెలిసిందీ?'

'అది తరువాత చెప్తాను...మీరు విచారంగా వున్నట్టున్నారే?'

'అబ్బే, లేదండీ. ఇప్పుడే నిద్రనుంచి మేల్కొన్నాను. అందుగురించి అలా కనపడుతున్నాను మీకు' నిజాన్ని కప్పిపుచ్చుదామని ప్రయత్నం చేశాను.

'మీ విషయాలలో అపరిచిత స్త్రీనైన నేను జోక్యం కలుగ జేసుకో కూడదనుకోండి. అయినప్పటికీ యిప్పుడా పరిస్థితి ఏర్పడింది. మీరు విచారించలేదని నా దగ్గర అబద్ధమాడుతున్నారు. దానికి మీ ముఖంమీది కన్నీటి చారలే సాక్ష్యం, అరుణిమను దాల్చిన ఆ నయనాలే ప్రమాణం...నిన్న మీరు సినిమా చూడ్డానికి వచ్చారు. కాని మధ్యలోనే బయటికి వెళ్ళిపోయారు. ఏదో పని వుండి పైకి వెళ్ళారనుకున్నాను. కాని చిత్రంలో ఏదో దృశ్యం మీకు అతిగా బాధ కల్గించి వుంటుంది. అందుచేతనే మీరు తీసుకవచ్చిన పుస్తకం కూడా మరచి వెళ్ళిపోయారు.'

ఆమెను ఎక్కడ చూశానో జ్ఞప్తికి వచ్చింది అప్పుడు.

'మీరు చాలా శ్రమతీసుకున్నారు...మాయిల్లు ఎలా కనుక్కున్నారు?'



'మీరు విడిచి పెట్టేసిన పుస్తకంలో మీకు మీతల్లి గారు వ్రాసినవుత్తరంవుంది. దానినిబట్టి మీయిల్లు తెలుసు కోగలిగాను.'

'ఇటువంటి విలువైన పుస్తకం మరలా కొనుక్కుందా మన్నా దొరకటం కష్టం. తీసుకువచ్చి యిచ్చినందుకు ధన్యవాదా లర్పిస్తున్నాను.'

నిర్మల మందహాసం చేసింది.

'రండి, లోపల కూర్చోండి. కాఫీ పుచ్చుకుని వెళ్ళండి' అన్నాను.

'ఫరవాలేదండి. వెళ్ళిపోతాను - పనుంది?'

'ఏం, మాదగ్గర కాఫి పుచ్చుకుంటే తప్పా?'

'తప్పు కాదను కోండి.'

'మరి?'

'......'

'మీరు శ్రమపడి యిల్లు కనుకొని పుస్తకం తీసుకవచ్చి యిచ్చినందుకు ప్రతిఫలంగా కాఫీ పుచ్చుకోమని అంటు న్నాను అను మీ...'

'అదికాదండీ.'

'మరి అది కాకపోతే కాఫీ తీసుకోక పోవడానికి కారణం?'

'సరే లెండి. కాఫీ తీసుకుంటాను - మీ మాటప్రకా రమే. కాని నాదొక్క మాట.'

'ఏమిటది?'

'మీకు దుఃఖం కలిగించిన ఆ విషయమేమిటో అభ్యం తరం లేకపోతే...'

'వినాలని వుందా?'

ఆమె నావంక చూసి తల దించుకుంది:

'సరే గదిలో కూర్చొండి. నేను స్నానం చేసి వస్తాను' ఇంతలో కాఫీకూడ వస్తుంది.'

పనికుర్రాడిచేతికి ఫ్లాస్కు యిచ్చిపంపాను.

'ఏమండీ, కిటికీ తలుపులు వేసున్నాయి తీయవచ్చా?'

'తీయండి. ఈ యింటిలో దిగిన దగ్గరనుండీ ఆ కిటికీ తలుపులు తియ్యనేలేదు. పగలు ఏదైనా చదువుకోవా లనుంటే యీ వరండాలోనే కూర్చొని చదువుకుంటుం టాను: ఆ కిటికీ తలుపులకి మీరు ప్రారంభోత్సవం చేయండి యీరోజు' అన్నాను నేను,

'భలే, మీరు మాటలుకూడ నేర్చారే?' అంటూ నిర్మల తలుపులు తీస్తుండగా నేను టవల్ తీసుకుని స్నానాలగదివైపు దారితీశాను.

* * *

నేను స్నానం ముగించుకుని వచ్చేసరికి టేబుల్ మీద ఫ్లాస్కుతో కాఫీ, టిఫిను పెట్టేసి వున్నాయి.

ఇద్దరం టిఫిను ముగించాం. రెండు కప్పులలో కాఫీ పోశాను. ఒక కప్పును ఆమె ముందు పెట్టాను.

'ఇప్పుడు చెప్పండి, ఆ విషయం,' కాఫీ త్రాగే ముందున అడిగింది నిర్మల.

'ముందు త్రాగండి, తరువాత చెప్తాను. చెప్పనేమో నని బెంగపడకండి. అది వింటే మీరు కాఫీ త్రాగలే రేమోనని నా విశ్వాసం.'

ఆమె అదోక విధంగా నన్ను చూచింది. ఇద్దరమూ కాఫీ త్రాగటం ముగించాం.

'మీరు వినాలని కుతూహలపడుతున్నారు. కొద్ది క్షణాలవరకూ మీరెవరో నాకు తెలియదు. ఇప్పుడు కొద్దిగా మీరు పరిచితులయారు, కనుక చెప్పుతున్నాను. నా విషాద సంఘటన వినండి,'

కిటికీ దగ్గరకువెళ్లి నిలబడ్డాను. ఆమె నా వెనక భాగంలో టేబిల్ వద్ద కుర్చీలో కూర్చునివుంది. నా కథ ప్రారంభించాను.

* * *

నా తల్లిదండ్రులు బాగా డబ్బున్నవాళ్లే. అతి గారా భంగా పెరిగాను. నా స్వస్థలం వొక చిన్నగ్రామం స్కూలు చదువు పూర్తి చేసుకుని బెజవాడ కాలేజీలో చేరాను. మా గ్రామం అక్కడకు దగ్గర్లోనే వుంది.

కాలేజీలో ప్రవేశించిన తరువాత నాకు అనేకమంది స్నేహితులయ్యారు. నా డబ్బును చూసి స్నేహం చేసిన వాళ్ళు లేకపోలేదు. కాని డబ్బును చూసి కాకుండా, వ్యక్తిలో వుండే గుణాల్ని చూసి, స్నేహంచేసి, అవ సరమైతే స్నేహితునికై త్యాగం చేసేవాళ్ళు అరుదు.

అటువంటి తరగతికి చెందిన స్నేహితుడొకడు నాకు లభించాడు. అతని పేరు విజయకుమార్. అతడు స్వాభి మాని. మధ్యవర్గ కుటుంబీకుని కుమారుడు.

అతనితో స్నేహం అయిన కొద్దిరోజుల తర్వాత

యిలా అన్నాడు-'రమణా! నేనొక సహాయం కోరుతున్నాను. కాదనవు కదా?'

'వీలైతే తప్పకుండా చేస్తాను. ఏమిటది?'

'మా చెల్లాయొకామె వుంది. పేరు ప్రమీల. ప్రస్తుతం ఫిఫ్తుఫారం చదువుతూంది. ఆమెకు లెఖ్ఖల్లో మార్కులు తక్కువగా వస్తున్నాయి. నీకు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో లెఖ్ఖల్లో ఎక్కువ మార్కులు వచ్చాయి...నీవు తీరుబడి చూసుకుని చెప్పినట్లయితే తప్పకుండా లెక్కల్లోకూడ ఎక్కువ మార్కులు సంపాదించుకోగలుగుతూంది.'

'తప్పకుండా సహాయం చేస్తాను. కాని 'ట్రెయిన్డ్ టీచర్స్' చేత చెప్పిస్తే బాగుంటుందేమో?'

'బాగానే వుంటుంది. కాని ఒక 'సబ్జక్టు' కైనా పది రూపాయలే పుచ్చుకుంటారు. మిగతా అన్ని 'సబ్జక్ట్సు' కైనా అంతే తీసుకుంటారు. నాన్నగారు తెచ్చే జీతం యిటువంటివాటి కన్నింటికీ సరిపోదు.'

'కుమార్, నీవు చెప్పింది నాకర్థమయింది. నీవు కోరిన సహాయం చేస్తాను. కాని మీ యింట్లోవాళ్ళు, మీ చెల్లాయ్ అంగీకరించాలి కదా?'

'వాళ్ళందరికీ అంతకుముందే చెప్పాను. అంగీకరించారు. మా చెల్లాయ్‌ని రేపటినుండి నీ రూముకి పంపిస్తాను.'

'మీ యింట్లో చెప్పడానికి వీలుండదా?'

'వీలులేకేమి? వీలుంది. కాని అంత శ్రమ నీకు కలిగించను. నా సంగతి నీకు తెలుసుగదా? ఎవరిచేతా గూడా వుచితంగా నేను పని చేయించుకోను. నీకు నెలకు ఐదు రూపాయలు యిచ్చుకుంటాను.'

అతడి స్వభావం నాకు తెలుసు. అయినప్పటికీ విజయ కుమార్‌తో అన్నాను-'స్నేహానికి విలువకడుతున్నావా?'

'లేదు, స్నేహానికి విలువకట్టే శక్తి నాలో లేదు. కేవలం నీవు మా చెల్లాయ్‌కి లెఖ్ఖలు చెప్పినందుకే నీకు అయిదు రూపాయిలు యిస్తున్నాను. అంతకంటే ఎక్కువ యిచ్చుకోలేను. నాయొక్క పట్టుదలనుండి నన్ను తొలగించడానికి మాత్రం ప్రయత్నించకు.'

అతడారోజు అలా చెప్పి వెళ్ళిపోయాడు. నాకు కావాల్సినంత డబ్బు వుంది. దానిని వారి కుటుంబాభివృద్ధికై వినియోగించగలను. ఆ శక్తి నాలోవుంది. కాని ఆ తండ్రీ, కొడుకులు స్వాభిమానులు. ఎటువంటి క్లిష్ట పరిస్థితులలోనూ కూడ యితరుల ఎదుట చేయి చాపటానికి వుద్యమించరు. అలాగే యింకొకళ్ళవలన వుచితంగా సహాయం పొందటానికి అంగీకరించరు.

* * *

మరునాడు ప్రమీల వచ్చింది. నాదగ్గర ఆరోజు సంకోచంతో ప్రవర్తించింది. ఇతర పురుషులు, అందులోనూ అపరిచిత యువకుల యెదుట యుక్తవయస్సు వచ్చిన స్త్రీలు అలా ప్రవర్తించటం సహజమే.

'మీరు నాయెదుట అలా సంకోచంతో ప్రవర్తించటం బాగుండదు. నన్నుగూడ మీయింట్లో వ్యక్తిగా భావించండి. ఇలా మీరు ప్రవర్తిస్తే నేను మీకు లెఖ్ఖలు చెప్పటం కష్టం. ఒకవేళ నేచెప్పేది మీకు బోధపడకపోతే మరలా అడిగి తెలుసుకోండి.'

ఇంతగా చెప్పినప్పటికీ ఆరోజుమాత్రం ఆమె అలానే ప్రవర్తించింది.

క్రమ క్రమంగా ఆమెలో వుండే సంకోచం పోసాగింది. నిస్సంకోచంగా మాట్లాడి, రానివి అడిగి తెలుసుకుంటుండేది.

ఒకరోజున ఆమె నాతో అంది-'ఏమండీ! నేను మీ దగ్గరకొచ్చిననాడు నాతో ఒకమాట అన్నారు, జ్ఞాపకముందా?'

'జ్ఞాపకం లేదు. ఏమిటది?'

'మిమ్మల్నికూడ మా యింట్లో ఒకవ్యక్తిగా భావించమని అన్నారు.'

'అవును జ్ఞాపకం వుంది, అన్నాను.'

'మీరు మా యింట్లోని వ్యక్తియే అయినట్లయితే మీరు నన్ను 'మీరు' అని ఎందుకు సంబోధిస్తున్నారు? మీకంటె నేను చిన్నదాన్ని కదా?'

'కావచ్చు. కాని ఎదుటివాళ్ళను గౌరవించటం నా విధికదా?'

'ఇంట్లోవాళ్ళని 'మీరు' అని సంబోధిస్తారా?'

'అనరనుకోండి...'

'మళ్ళీ నన్ను 'అండీ' అని ఎందుకు అనటం? నన్ను 'నీవు' అని సంబోధిస్తే చాలు. లేకపోతే 'ప్రమీల' అని పిలవండి.'

నేను ఆమె మాటలను వొప్పుకోనక తప్పలేదు. ఆమెకు లెఖ్ఖలు బోధించటం అయినతరువాత ఏదోకొంత లోకాభిరామాయణం గురించి మాట్లాడుకొనేవాళ్ళం.

ఇక సంవత్సరాంతపు పరీక్షలు దగ్గరవుతున్నాయనగా ఆమె వొకరోజున నాతో అంది-'ఏమండీ, ప్రయివేటు అయినతరువాత నాతో యికమీదట ప్రతీరోజూ మా యింటికి రావాలి మీరు.'

'ఎందుకు?' అని అడిగాను నేను.

ఇంతలో నా స్నేహితుడు విజయకుమార్, అంటే ప్రమీల అన్నయ్య నావద్దకు వచ్చాడు. అతడిలా అన్నాడు. 'రమణా! నాగురించి నీవు మరోకపని చెయ్యాల్సి వుంటుంది - యీరోజునుంచి. ప్రయివేటు అయిపోయినతరువాత ప్రతీరోజూ మా చెల్లాయ్‌ని మా యింటివద్ద దిగబెడుతుండాలి. శ్రమ అనుకోకు.'

రాత్రి అయితేఆమె భయపడువచ్చు యింటికి వెళ్ళడానికి. పగలేకదా నేను ప్రయివేటు చెప్తున్నాను- అందులోనూ వుదయంపూట.

'ఇంతకీ కారణం ఏమిటి?'

'తర్వాత చెప్తాను. ఈ పనిమాత్రం చెయ్యి.'

విజయకుమార్ నా జాబు గురించియైనా నిరీక్షించకుండా వెళ్ళిపోయాడు.

ఆమెతో వాళ్ళ యింటివరకూ వెళ్ళడం నాకు అభ్యంతరం లేదు. కాని సంఘం ఏమనుకుంటుంది. చెల్లెలిని వెంట బెట్టుకుని తిరిగినా భార్యే అంటుంది సంఘం.

ఆరోజు నుండి ఆమెతో వాళ్ళ యింటివరకూ వెళ్ళేవాడిని. ఒక రోజున విజయకుమార్ నాతో అన్నాడు- ఎవరో కాడి వెధవలు ప్రమీల వెనకపడి అల్లరి పెడుతున్నారట. మా చెల్లాయ్‌తోపాటు నీవు కూడ మా యింటివరకూ వస్తూవుండు ప్రయివేటు అయిన తరువాత, నాకు పని ఉంటుంది. ఆ సమయంలో. లేకపోతే నేనే ఆ పని చేసివుండేవాడ్ని.

నిజంగా మనం నాగరికతలోలేం. శుభ్రమైన యిస్త్రీ బట్టలు వేసుకున్నంత మాత్రాన మనం నాగరికులం అయిపోయి, మనం మరలా అసభ్యతలో మునిగిపోతున్నాం. అనాది ప్రజలు ఎలా జీవితాన్ని గడుపుతుండేవారో, తమ కామకోర్కెల్ని తీర్చుకుంటుండేవారో, ఆనాటి జీవితాల్ని మనం సన్నిహితులం అవుతున్నాం.

ఇలా కొన్ని రోజులయిపోయాయి. నా పరీక్షలు కూడ అయిపోయాయి. నేను మా గ్రామానికి వచ్చేశాను.

మీ ఆభరణములకు అతి శ్రేష్ఠమయినది
REGISTERED-TRADE-MARK
No: 113228
సవరన్ మార్కు
పారీస్ వజ్రములు
వివరములకు
PARIS DIAMOND WORKS
207.D.BIG BAZAR
TIRUCHIRAPALLI — 8
పారిస్ డైమండ్ వర్క్సు
207.డి.బిగ్ బజారు
తిరుచురాపల్లి — 8

ఇలా జరుగుతుందని నేను వూహించనేలేదు ఎప్పుడూను. 'మనం వొకవిధంగా తలంచితే దేవుడొక విధంగా చేస్తాడు? లోకోక్తి బాగా వ్యాప్తి చెందింది. ఆమాట పూర్తిగా అబద్ధం. మనం చేసే పనికి కారకుడు భగవంతుడుకాడు. మనం చేసే మంచి పనికి మంచి ఫలితం కలగాలని భగవంతుడుకూడా ఆశిస్తాడు అయితే వొక్కొక్కప్పుడు సత్కార్యానికి మనం అనుకున్నట్టు ఫలితం కలగకపోవచ్చు. ఆ కార్యానుకూలతకై మనం దీక్ష వహిస్తాం, కాని సఫలత లభించదు దానికి కారణం మన సంఘం. మనం చేసే మంచి పనిని, మన ప్రగతిని అది చూడలేదు. మనకు అలా సఫలత లభించకపోయినప్పుడు మనం భగవంతుడి మీద ఆ నిందను మోపడం మనలో వుండే వివేక శూన్యతను వ్యక్తీకరించడమే, మనలో వుండే బలహీనతను బహిరంగపర్చడమే.

నేను మా స్వగ్రామానికి వచ్చిన నాలుగైదు రోజుల తర్వాత ననుకుంటాను-నాకొక వుత్తరం వచ్చింది బెజవాడ నుండి. దాన్ని చూచిన తరువాత ఎంతగా దుఃఖించానో తెలియదు, సంఘంలో ఒక్కొక్క వ్యక్తినీ అర్థం చేసుకొనే రీతి యిదేనా? బాహ్యాన్ని చూచి, అంతర్గతాన్ని కలుషితం చేసుకుంటూ యితరుల్ని అకారణంగా బాధించటమేనా?

ఆ వుత్తరం ప్రమీల తండ్రి దగ్గర నుండి వచ్చింది. సంక్షిప్తంగా దానిలో వుండే మాటలివి-'మా అబ్బాయి నాకు నచ్చజెప్పి, నీ వద్ద ప్రమీలను లెక్కలు నేర్చుకోవటానికి యుక్తపరచాడు. నీ గుణాలు చక్కటివని నావద్ద వాడు స్తుతించాడు. నీమీద నాకు సదభిప్రాయం ఏర్పడింది' ఇదే నా పొరపాటు. నీలాంటి యువకుల్ని నమ్మటం నా దోషం. ఇప్పుడు దుఃఖిస్తే ఏమిటి ప్రయోజనం? ఆనకట్ట విరిగిపోయిన తరువాత ప్రవాహపు వేగాన్ని ఆపటం కష్టం. కాలేజీ గోడమీద నీ పేరుతో ప్రమీల పేరును జతపరచి, ఒక్కచోటకాదు, అనేక చోట్ల వ్రాశారు. కాలేజీ విద్యార్థులు ఎక్కడ చూచినా మీగురించే చర్చించుకుంటున్నారు. నీవు ప్రేమించడానికి మా అమ్మాయే దొరికిందా? నన్ను తలయెత్తుకోకుండా చేశావు.'

విజయకుమార్ తండ్రి తన హృదయపూర్వకంగా ఎలా వ్రాయగలిగాడీ వుత్తరం? ఇంత కాలం నుండీ నా స్వభావాన్ని ఏమి అర్థం చేసుకున్నాడని? ఏమిటీ వైపరీత్యం? నేనామెను ప్రేమించనూలేదూ, ఆమెతో పొరపాటునైనా నేను హాస్యపు మాటలాడి యుండలేదు. అయితే నాలోవుండే ఏ దుర్గుణాన్ని ఆధారం చేసుకుని యీ కల్పిత సంబంధం రచించబడింది.

ఆమెను సోదరి భావంతో చూచేవాడ్ని. ఆమెతో నా యీ ఏహ్యకరమైన సంభంధం?

* * *

ఉత్తరం అందిన మర్నాడే నేను బెజవాడ వెళ్లాను, నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోడానికి. ఆ దుర్దినాన్ని జీవితంలో ఎప్పుడూ మరవలేను.

పట్టణంలో అడుగుపెట్టిన ప్రతి క్షణం నుండీ, కాలేజీ స్టూడెంటు ప్రతి వొక్కడూ అడగటమే-'ప్రమీలతో మీ వివాహం ఎప్పుడండీ?' ఒక్కొక్క కాలేజ్ స్నేహితుని మాట వింటుంటే వొళ్ళుగగుర్పొడిచేది. అలా అడుగుతుంటే, వాళ్ళకి జుగుప్స కలగదేమో! ఏమిటా సూటిపోటి మాటలు? గుండు సూదుల్ని శరీరంలో గ్రుచ్చి, పైకి లాగి, మరలా అదే ప్రదేశంలో గ్రుచ్చితే ఎంత బాధ కలుగుతుందో అంతగా బాధ కలిగింది.

ప్రమీల యింటికి వెళ్ళాను. ముందు ఏమి జరుగుతుందోననే భయం. వెళ్ళేసరికి యింటి తలుపులు వేసి వుంది. తలుపు తట్టాను. తలుపు తీయబడింది. ఎదురుగుండా ప్రమీల నిలబడివుంది.

'మీరా? ఎప్పుడు వచ్చారు?'

'ఇప్పుడే. మీ అన్నయ్య వున్నాడా?'

'లేడండి. మద్రాసులో మా చిన్నాన్నగారు వున్నారు. అక్కడికి వెళ్ళాడు మా అన్నయ్య... పైనే నిలబడిపోయారేండీ రండి-లోపలికి వచ్చి కూర్చోండి' ఈకింవదంతి వలననే అనుకుంటాను. ఆమె ముఖం మలినమైపోయివుంది.

'ప్రమీలా! నన్ను క్షమించు. దీనికంతకీ కారణం ఆ రోజునుండీ ప్రయివేటు అయిపోగానే నీతో నేను మీ యింటి వరకూ రావటమే. మీ నాన్నగార్ని ఒకమారు కలుసుకొని వెళ్దామని వచ్చాను. నా నిర్దోషిత్వం గురించి ఆయనతో చెప్పుతాను. మన యిద్దరం అన్నా చెల్లెళ్ళం కాని, మరో భావం మనలో లేదని చెప్పుతాను.'

'మీరు ఏ తప్పు చేశారని మిమ్మల్ని క్షమించడం? మా నాన్నగార్ని యీ సమయంలో కలుసుకోకండి. వారి మనస్సు మన యిద్దరి గురించి అల్లిన కథలవలన వ్యథ పొందుతుంది. వారు పైకి వెళ్ళి చాలాసేపైంది. బహుశా వచ్చేస్తూ వుండవచ్చు. త్వరగా వెళ్ళిపోండి... అయ్యో, వారురానే వచ్చారు.' ఆమె అతి వ్యాకులత నొందసాగింది. నేను వెనక్కు తిరిగేసరికి ప్రమీల తండ్రి నా వద్దకు వచ్చి నా చొక్కా పట్టుకున్నారు-'ఒరే, వెధవా, బుద్ధిలేదూ? ప్రయివేటు అయిపోగానే ప్రతి రోజూ మా యింటిలోనే గ్రంథం నడుపుదామని చూస్తున్నావా?'

'నాన్నా! వారు...' ప్రమీల నా గురించి ఏమో చెప్పబోయింది.

'నువ్వు మొదట లోపలికి వెళ్ళు' అని గట్టిగా అరచాడు ఆమె తండ్రి.

తర్వాత తన కోపాన్ని ఎలా తీర్చుకోవాలో అలా అక్కడ గుమిగూడిన సమూహం ముందున తీర్చుకున్నాక యిలా అన్నారు-'మళ్ళా యిక్కడ అడుగు పెట్టావంటే ముక్కలు విరగతంతాను. నీలాంటివాడు జీవించడం కంటే ఆత్మహత్య చేసుకోవటం మేలు.'

అతడు దభేలుమని తలుపులు వేసుకున్నాడు లోనికి వెళ్ళి.

అతని కోపానికి గురి అయిన నేను, బాధతో, అవమానాన్ని సహిస్తూ, చుట్టుప్రక్కల గుమిగూడినవారు నా గురించి విమర్శించుకుంటూ వెళ్ళిపోతున్నప్పుడు బట్టలు దులుపుకొని అతి కష్టంమీద లేచి నిలబడ్డాను.

కోపంలో మనుషుడేమీ చేస్తాడో తెలియదు. అతడి వివేకం శూన్యమైపోతుంది.

మరి పట్టణంలో ఆగకుండా మా గ్రామంవైపు బయలుదేరాను.

* * *

ప్రమీల తండ్రిమీద నాకు అణుమాత్రం కూడ క్రోధం లేదు. నాకుండేకోపం సంఘం మీద తప్పించి, యింకెవరిమీదా లేదు. నేను ఏ అపరాధం చేశానని నాకీ అవమానం.

బెజవాడనుండి అవమానం పొందివచ్చిన మూడు నాలుగు రోజుల తర్వాత ప్రమీల దగ్గరనుండి నాకు వుత్తరం వచ్చింది. దానిలోగల ముఖ్య వాక్యాంశాలివి- 'నా కారణంగానే మీకీ అవమానం జరిగింది. నేను క్షమార్హురాల్ని కాను, అయినప్పటికీ క్షమిస్తారని ఆశిస్తాను. మా నాన్నగారు అన్నమాటలువిని ఆత్మహత్య చేసుకోడానికి సంసిద్ధం కారనే నానమ్మిక. అటువంటి అఘాయిత్వం ఏమీ చెయ్యనని మాట యిస్తారా? అటువంటిదేమైనా చేస్తే నామీద వొట్టు. మా అన్నయ్యకు వుత్తరం వ్రాశాను. అతడొచ్చి అంతా చక్కబరుస్తాడు.,

ఇక చక్కబరచేదేమిటి? సంఘంలో వుండేవాళ్ళని మనప్రక్క తిప్పుకోలేం. ఈ కళంకాన్ని వారిహృదయాల్నుండి తీయలేం. ఇది భగవంతునికే శక్యము కాదేమో!

మనిషిలో వుండే జబ్బును పోగొట్టడానికి మందును వుపయోగిస్తాం. అతడు స్వస్థత పొందుతాడు. ఎంతో తేజోవంతంగా కనబడతాడు. అదేవ్యక్తికి ఏకారణం చేతనైనా శస్త్రచికిత్స చేస్తే, మనిషి బాగుండవచ్చుగాని, శస్త్రచికిత్స చేసిన చోటున మాత్రం మచ్చ మిగిలిపోతుండి.

మరో ముఖ్యమైన విషయాన్నే మఱచి పోయాను. నేను బెజవాడనుండి వచ్చిన మర్నాడే మా నాన్నగారు పొలంనుండివచ్చి సొమ్మసిల్లి పడిపోయారు. చేయవలసిన ప్రయత్నాలన్నీ చేశాం, అన్నీ వ్యర్థమయి పోయాయి, నన్ను తండ్రిలేనివాడ్నిగా చేసిపోయారు.

గ్రామంలోని ప్రతిస్థలం నాకు దుఃఖాన్ని రేకెత్తిస్తుండేది. ప్రశాంతత పొందుదామనే వుద్దేశంతో నేను యీ విశాఖపట్టణానికి వచ్చేసి యిక్కడ యీ యిల్లు అద్దెకు తీసుకున్నాను.

వచ్చేటప్పుడు మా అమ్మగారితో చెప్పాను - ఎవరు వచ్చి అడిగినా నా ఎడ్రసు చెప్పవద్దని.

తర్వాత తెలిసింది-విజయకుమార్ మా గ్రామానికి వచ్చి నా ఎడ్రసు గురించి మా అమ్మదగ్గర చాల ప్రాధేయపడ్డాడని-కాని నేను చెప్పిన ప్రకారంగానే ఆమె చేసింది.

ఇక్కడకు వచ్చిన తరువాత కొన్నాళ్ళకి నా పరీక్షా ఫలితాలు వచ్చాయి. నేను 'పి. యు. సి' ప్యాసయ్యాను. మా అమ్మను వొప్పించి యిక్కడ కాలేజీలో 'బి. ఏ'

తరగతిలో ప్రవేశించాను. ఇప్పుడు నేను 'బి. ఏ' థర్డ్ యియర్ చదువుతున్నాను.

* * *

'ఆ అవమానకరమైన సంఘటన తల్చుకున్నప్పుడల్లా నా కమితమైన దుఃఖం కలుగుతూంటుంది. ఎవరైనా యిటువంటిబాధ అనుభవించి వున్నట్లయితే, వారికే నా వ్యథ అర్థమవుతుంది.'

ఇక నేను మాట్లాడలేకపోయాను. నా కంఠం బొంగురు పోయింది. కిటికీ చువ్వలనుండి పైకి, నీలఘరంగును పూసుకున్న ఆకాశంవైపు చూడసాగాను. కన్నుల్లో నీరు నిండుకుంది. ఏదో ఆలోచనలో పడ్డాను.

'క్షమించండి. మీ కథను మరలా జ్ఞప్తికి తీసుకవచ్చి బాధా భరితులమగా చేశాను 'మిమ్మల్ని.' నిర్మలయొక్క ఆమాటలు నన్ను వాస్తవ జగత్తులోనికి తీసుకవచ్చాయి ఆమె నా ఎదురుగా నిలబడివుంది.

'మనకు కలిగిన దుఃఖాన్ని యితరులతో చెప్పుకుంటే కొంత వ్యథ తగ్గుతుంది? అన్నాను.

కొంతసేపు మౌనంగా వున్నతరువాత నిర్మల అంది.

'వెళ్తానండి.'

'అప్పుడేనా?'

'పనుందండి ఇప్పటికే చాల ఆలస్యమయింది.'

'నా సంగతులు తెలుసుకున్నారు మీరు. ఇక మీ వివరాలేమైనా చెప్పగలరా?'

'చెప్పటానికేమున్నాయి? నా పేరు చెప్పానుగదా- నిర్మల అని! ప్రస్తుతం మీరు చదువుతున్న కాలేజీలోనే 'పి. యు. సి' చదువుకుంటున్నాను...... వెళ్తానండి. సాయంకాలం వస్తాను. మీరు వుంటారా యింటిలో?'

'ఉంటాను.'

నిర్మల నమస్తే చేస్తూ వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళినవైపే చూస్తూ వుండిపోయాను నేను.

* * *

ఆమెలో ఏదో నవ్యత వుంది. మనస్సులో గాఢంగా నాటుకుని వున్న విషయాల్ని పైకిలాగే ఆకర్షణీయమైన


## అపాయపు గొలుసు దుర్వినియోగం.

అత్యవసర పరిస్థితిలో ఉపయోగించే నిమిత్తం అపాయపు గొలుసు ఏర్పాటు చేయబడింది. దీనిని దుర్వినియోగము చేసినచో, వందలాది ప్రయాణీకులు, యిబ్బందులకు లోనగుదురు. ఆ ఒక్క రైలు బండేగాక మిగతా అనేక రైలు బళ్లు ఇందువలన ఆలస్యమవుతున్నాయి.

ఈ అపాయపు గొలుసు లాగే మనిషి తరుచూ సక్రమ ప్రయాణీకుడు కాడు. రైల్వే ఉద్యోగులకి అతను దొరకక తప్పించుకుంటున్నాడు. అతనివల్ల అనేకమంది ప్రయాణీకులు, కష్టపడుచున్నారు.

అంచేత "అపాయపు గొలుసు" దుర్వినియోగపడకుండా ఉండే విషయంలో ప్రజలు సహకరించవలసినదిగా రైల్వేవారు కోరుచున్నారు.

"అపాయపుగొలుసు" దుర్వినియోగపరచుట చట్టరీత్యా నేరం.

## దక్షిణ రైల్వేవారిచే జారీ చేయబడినది.

అనుభూతి వుంది. అంతకుముందు ఏ పరిచయంలేని ఆమె ఎదుటన నా వ్యథ భరితగాథను సంకోచరహితంగా చెప్పివేశాను. రెండుసంవత్సరాలనుండి యీ గాథను దాచుకుని, మళ్ళీ కుమిలిపోతున్న నేను ఎలా చెప్పగలిగాను? ఇనుమును అయస్కాంతం ఆకర్షించినట్లయింది.

ఆమెలో వుండే ఏ ప్రత్యేకతను చూచి ఆకర్షింపబడ్డాను - ఆమెలో వుండే సౌందర్యమా లేక మాటల తీరా?

సాయంకాలం అయింది. భాస్కరుడు ఎందుకో వడివడిగా పశ్చిమానికి పరుగెత్తి పారిపోతున్నాడు. చుట్టుప్రక్కల దృశ్యాలు యీరోజు నాకెంతో మనోజ్ఞంగా కనిపించసాగాయి.

నిర్మల తనతల్లితో నావద్దకు వచ్చింది. ఆమె తనతల్లికి నాసంగతి అంతా చెప్పినట్లున్నది. నిర్మల తల్లి నామీద సానుభూతి కనబరుస్తూ అంది మాయింటికి వస్తూ పోతూ వుండు బాబూ. మా అమ్మాయికి సహాయంగా కూడ వున్నట్టవుతుంది.'

ఆరోజున సంభాషణ హెచ్చుగా సాగలేదు. కొద్దిసేపు ఏవో మాయింటి విషయాలు, వాళ్ళయింటి విషయాలూ మాట్లాడుకున్నాం. తర్వాత తల్లీ కూతుళ్ళిద్దరూ వెళ్ళిపోయారు.

ఆటు తర్వాత ప్రతీరోజూ ఆమె, నేను కలుసుకునేవాళ్లం. ఒక్కొక్కప్పుడు నిర్మల మాయింటికి వచ్చేది.' మరొక్కప్పుడు నేను వాళ్ళయింటికి వెళ్ళేవాడిని.

ఒకప్పుడు నిర్మల అనేది-'మీరు అందంగా వుంటారు.'

మరొక్కప్పుడు అనేది-'మీరు చక్కగా మాట్లాడుతారు''

రోజురోజుకీ ఆమెకూ నాకూ మధ్య అవ్యక్తభావమేదో వుదయించసాగేది. కొన్నిక్షణాలవరకూ యిద్దరమూ వొకళ్ళనొకళ్ళ చూసుకుంటూ మూగగా వుండిపోయేవాళ్లం.

'ఏమిటలా చూస్తున్నారు?' అని అడిగేది నిర్మల.

అంతవరకూ ఆమె సౌందర్యాన్ని చూడటంలో లీనమైన నేను ఆమె ప్రశ్నవలన మేల్కొని 'ఊఁ' అనేవాడిని.

'ఊఁ-ఏమిటి? ఏమిటలా చూస్తున్నారు నావైపు అని అడుగుతున్నాను.'

'ఏమీలేదు', అనేవాడిని నేను.

'నిజంగానా?'

ఇక జవాబు చెప్పక తప్పేదికాదు. నేనొకమారు ఆమెచేతిలో వొట్టు వేశాను - ఎప్పుడూకూడ ఆమెవద్ద అబద్ధం ఆడనని. అందుగురించి నిజాన్ని దాచలేక జవాబు చెప్పేవాడిని-'నీ అందాన్ని చూస్తున్నా,'

నాయీ జవాబు విన్న తరువాత ఆమె సిగ్గుతో తల వంచుకునేది. ఆమె బుగ్గలు ఎరుపెక్కేవి. పెదవులు కొద్దిగా చలించేవి. రాబోయే మందస్మితాన్ని ఆపుకుంటూ వెళ్తానని చెప్పి వెళ్ళిపోయేది.

'ఏం, కోపం వచ్చిందా నా జవాబువిని?'

'ఎందుకు వస్తుంది. కోపం తెప్పించే మాటలు ఏమన్నారని?' అనేది నిర్మల నిశ్చలంగా, మనోజ్ఞంగా.

* * *

ఒక రోజున నేను కాలేజీకి వెళ్ళే ముందున, కిటికిలో నుండి పైకి చూశాను. ఎదురింటి వరాండాలో వొక స్త్రీ నిల్చొనుంది. ఆమె నావైపే ఏకాగ్ర దృష్టితో చూడటంవలన నేనామెను గమనింపవలసి వచ్చింది.

ఆధునిక స్త్రీలను వివాహితులనుగా గుర్తించటం కష్టం. తెల్లటి చీర వుంది. నుదుటను బొట్టులేదు.

ఆరోజున నేనామెను గురించి ఎక్కువ యోచించడానికి వీలుకలుగలేదు. కనపడిన ప్రతి స్త్రీ గురించి ఆలోచిస్తామా మనం?

కాని ప్రతీరోజూ నేను కాలేజీకి వెళ్ళేముందున కిటికీ నుండి బయటకు చూస్తుండే వాడను. ఆమె నావైపు చూస్తుండేది విచారవదనంతో-నిరాశతో.

'అప్పుడామె గురించి యోచించనారంభించాను. ఆమె నావైపు ఎందుకు చూస్తూవుంది? ఆమెకు వివాహం కాలేదా? ప్రతిరోజూ కాలేజీకి వెళ్లే ముందున నేనామెను చూడటం, ఆమె నన్ను చూడటం జరిగేది. నేను నిర్మలను ఆమె ముఖంతో పోల్చుకుని, నిర్మలతో జరిపిన సంభాషణలను తలుచుకుని మందస్మితం చేసేవాడిని. తనను చూసే నవ్వాననే గాబోలు ఆమెకూడ నవ్వేది.

ఎవరి స్వేచ్ఛ వారిది. ఆమె నవ్వుకుంటే నాకేం ప్రమాదం అనుకున్నాను.

* * *

ఒక రోజున నిర్మల అంది—'మీకు ధైర్యం లేదూ?'

'దేనికి?'

'కోపం తెచ్చుకోకుండా వుంటే చెప్తాను... ప్రమీలను మీరు వివాహం చేసుకుని వుండవలసింది.'

'నిర్మలా!'... నేనా? అలా చేస్తే ఆ అపవాదును మరింత దృఢతరం చేయటమేగాని వేరుకాదు. ఆమెను సోదరీ భావంతో చూసేవాడిని. చెల్లెలైన ప్రమీలనా చేసుకోవటం వివాహం?'

'మీరు పాత పద్ధతిలో నడుస్తున్నారు. మీ స్వంత చెల్లెలు కాదుగదా! స్నేహితుని చెల్లెల్ని మీరు సోదరీ భావంతో చూశారు. దానిలో పొరబాటులేదు. మీ మీద మోపబడిన ఆ అపవాదును తొలగించడానికి మీరూను తప్పకుండా వివాహం చేసుకుని వుండవలసింది.'

'నిర్మలా! నీవు చెప్పినమాట అంగీకరిస్తాను. కాని ప్రమీల తండ్రి అందుకు వొప్పుకోవద్దూ? అని అడిగాను నేను.

'అది మీ చేతిలో వుంది. ఆ విషయం మీ ప్రయత్నం మీద ఆధారపడవుంటుంది.

ఇద్దరం కొద్దిసేపు నిశ్శబ్దంగా వుండిపోయాం. నిశ్శబ్దాన్ని చీలుస్తూ నిర్మల అంది—'నేనన్న మాటలు మీకు బాధను కలిగించాయనుకుంటాను.'

'లేదు?'

'మరి దేన్ని గురించి ఆలోచిస్తున్నారు?'


ఫోన్ నెం. 3157

KPS PRODUCTIONS

తంతి విలాసం: "KEPEEYES"

TRADE MARK REGISTER No. 184221

ఇండియా అంతటనూ కోరునట్టి — అత్యధికంగా విక్రయింపబడునవి.

మా చేనేత వస్త్రములే!!

వ్యవసాయధారులు, మిల్లు కార్మికులు, మరియు పురజనులు, మా 'కే. పి. యస్' తువ్వాళ్లను, నెప్‌కిన్సులను, దుప్పట్లను, పంచలను, టర్కీటవల్సులను మాత్రమే కొని ఉపయోగించెదరు.

అందరి ఆదరాభిమానాలనే ఎల్లప్పుడూ కోరే

తమ అభిమాన పాత్రుడు

కే. పి. సుబ్బయ్య.

[చేనేత వస్త్రాలను తయారుచేసేవారు, ఎగుమతిదార్లు]

నెల్లూరు P. B. No. 27 మదురై-2. (S.I.)

'నిర్మలా! చాల దినాల్నుండి వొక విషయం నీతో చెప్పాలనుకుంటున్నాను. చెప్పలేకపోతున్నాను-దాని వలన నీ హృదయం బాధపడుతుందేమోనని అనుకుంటున్నాను.'

'చెప్పండి మీరు అలా అనుకుంటున్న ఆ విషయం నా హృదయానికి బాగుండవచ్చునేమో!'

'నిర్మలా! నన్ను మరోవిధంగా తలంచకు. మనమిద్దరం ప్రతీరోజూ సముద్రతీర విహారానికి వెళ్తున్నాం. ఒక్కొక్కప్పుడు కాలేజీకి కలిసి వెళ్తున్నాం, కలిసే తిరిగి వస్తున్నాం. మరొక్కప్పుడు సినిమాకు కలిసివెళ్తున్నాం. ఇలా మనమిద్దరం కలిసి తిరుగుతుంటే సంఘం ఏమనుకుంటుందో తెలుసా?'

'ఏమనుకుంటుంది? అది ఎలా వూహించుకుంటే అలానే అనుకుంటుంది. మీరుగనుక సంఘానికి భయపడి ప్రమీలను విడిచిపెట్టేసివచ్చారు - సోదరీభావంతో చూస్తున్నాననే నెపంతో, ఆమెను వివాహంచేసుకోలేకపోయారు. నేను మాత్రం సంఘానికి వొక్కమారు నా ప్రతిభను చూపిస్తాను - ఆ ప్రతిభను చూడలేక తాము వేసిన అపవాదును వుపసంహరించుకుని నేత్రాలు మూసుకుంటుంది. సంఘానికి అపవాదులు వేసేశక్తివుంది. ఆ అపవాదులు సక్రమంగా నెరవేరకపోతే, వాటికి బదులుగా లభించే ఫలితాన్ని గాంచే సామర్థ్యం ఎక్కడ వుంది దానికి?'

నిర్మల యొక్క యీ వాగ్ధాటికి నేనాశ్చర్యపోవటమే గాదు. మాట్లాడలేపోయాను గూడ.

నిర్మల వెళ్ళిపోతూ అంది - 'మీతో యిన్నాళ్ళుగా నేను తిరిగాను, మిమ్మల్ని అర్థంచేసుకోవటానికి ప్రయత్నించాను. మీతో చరించటం వలన నాలో ఒక మధుర భావం వుదయించింది. సాయంకాలం వస్తాను. అప్పుడు చెప్పతాను దాన్ని.'

నిర్మల వెళ్ళిపోయింది. ఏమిటా మధురభావకం? నేను మనస్సులో వూహించుకున్నాను. కాని అదిపొరపాటేమోనని నా అనుమానం. ఒకవేళ నేనూహించుకున్న ఆదే మధురభావం నిజమైనట్టయితే నా ఆనందం ఏమని చెప్పను! కొండల మధ్యనుండి నిర్మలమైన సెలయేరె కర్ణ మధురంగా ధ్వనిచేసుకుంటూ పోతూవుండే జీవితం ప్రఫుల హృదయంతో గడచి పోతుంది.

పనికుర్రాడు ఏదో కాగితం నాచేతికిచ్చాడు.

'ఏమిటిది?' అడిగాను.

నసుగుతూనే జవాబిచ్చాడు - 'మరే... నేను వద్దంటున్నా ఆమె మీకిమ్మని యీ వుత్తరం యిచ్చిందండి.' వాడు కిటికీలోనుండి ఎదురింటి, వరండాలోనిలబడివున్న ఆమెను చూపించాడు. ఆమె నావైపుచూసి నవ్వింది.

'సరే, నీవు వెళ్ళు' అని చప్పి పనికుర్రాడ్ని పంపివేశాను.

ఆమె నావైపుచూచి నవ్వింది. నేను సందిగ్ధంలో పడ్డాను. నేను ఆమె వ్రాసినవుత్తరం విప్పిచదవనారంభించాను.

పూజ్యులైన మీకు-

అభివందనములు, మీకు నాయొక్క పరిస్థితి వ్రాద్దామని బుద్ధి పుట్టింది. నాతండ్రిగారు సనాతన ఆచార పరాయణులు. నేను విధవను. నాకు మరలా వివాహం చేయటం వారికి యిష్టంలేదు.

ఈ అల్ప వయస్సులో కోర్కెలను అణుచుకునేశక్తి సామర్థ్యాలు నాకులేవు. ఎప్పుడు ఏపొరపాటు పనిచేస్తానేమోనని భయంగావుంది.

ఇటువంటి సమయంలో మీ చిరు నవ్వులు నాని రాశ హృదయంలో ఆశలు రేకెత్తించాయి.సలసలకాగే ఎడారి యిసుకలో శీతల వర్షాధారలు కురిసినట్లయింది.

మిమ్మల్ని నేను గాఢంగా ప్రేమిస్తున్నాను. మీరు కూడ నన్ను ప్రేమిస్తున్నట్లు మీ చిరునవ్వులవలన నేనూహించుకున్నాను.

మీతో మాటలాడాలని కుతూహల పడుతున్నాను. సాయంకాలం నాలుగుగంటలికి మీయింటికి వస్తాను.

ప్రేమతో,

మీ

రాధ.

ఏమిటో అపార్థం? నా చిఱునవ్వులకు ఆమె మరో విధంగా అర్థంచేసుకుందే! ఇప్పుడేమిటి కర్తవ్యం?

* * *

సాయంకాలం నాలుగుగంటల్కు కావచ్చింది. నాగుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. టేబిలు మీదకూర్చ

న్నాను. ద్వారంవైపు చూస్తూన్నాను. రాధరానే వచ్చింది. ద్వారంలోనికి వచ్చి నిలబడి పోయింది.

'నమస్తే'

నేనేమీ సమాధానం చెప్పలేకపోయాను. చెప్పే లోపుగానే ఆమె మళ్ళీఅంది - 'ఉత్తరంలోని విషయాల్ని గ్రహించే వుంటారనుకుంటాను'.


ఆమెతల దించేసుకుంది. నేనిటువంటి దృశ్యాన్ని ఎప్పుడూకూడ అనుభవించి యుండలేదు. ఎలాగైతేనేం నేను ధైర్యం కూడగట్టుకుని చెప్పగలిగాను - 'క్షమించండి! మిమ్మల్ని ప్రేమించగలిగే సామర్ధ్యం నాలో లేదు. నాహృదయం యింతకుముందే యింకొకరిఆధీనమై పోయింది.'

ఆమె నావైపు ఆదోకలా చూసింది. విచారం, కోపం మిశ్రితమైన స్వరంతో అంది - 'ఇలా మీరు జవాబిస్తారని నేను అనుకోలేదు. నాజీవితం మీవలన సుఖిస్తుందనుకున్నాను. ప్రతీరోజూ మీరు కాలేజీకి వెళ్ళే ముందున కిటికీలోనుండి నన్ను చూచేవాళ్ళు చిరునవ్వు నవ్వేవారు. అదొక మధురానుభూతి నాకు ఏవో మధురాతిమధురమైన కలలు కంటుండేదాన్ని. మీచిరునవ్వులే మిమ్మల్ని ప్రేమించటానికి నాలో శక్తిని కలుగుజేసాయి. మీపై నాకెంత ప్రేముందో చెప్పలేను. మీలో వుండే ఏదో అకథనీయమైన ప్రత్యేకతనన్ను మీవైపు లాగింది.'

ఇంతలో నిర్మల ద్వారంవద్దకువచ్చి ఆగిపోయింది.

'అక్కడే నిలబడిపోయావేం? లోపలికిరా' అన్నాను. బహుశా యీ పరిచితస్త్రీనిచూచి ఆశ్చర్యపడి వుంటుంది నిర్మల.

నిర్మల ముఖం బాగా ఎరుపెక్కింది. పెదవులు ఏవో మాటలు చెప్పటానికి సంసిద్ధమవుతున్నాయి. ఆమె నయనాలలో అశ్రుకణాలు నిండుకున్నాయి. బహుశా అవి ఆనందభాష్పాలనుకుంటాను. ఏదో మధుర భావం చెప్పతానన్నది-దాన్ని తెలుచుకునే అనుకుంటాను—ఆమెలో ఆ మార్పు.



EVEREST
Cotton Banians
TRADE EKC MARK
THE HALL MARK of INDIAN EFFICIENCY
MANUFACTURERS
EVEREST KNITTING COMPANY
UTTUKULI ROAD, TIRUPUR. S.I.

ప్రపంచములో అతి ఎత్తైన శిఖరం ఎవరెస్ట్ శిఖరం!!
బనియన్లకెల్లా అత్యుత్తమమైనది
"ఎవరెస్ట్" బనియన్లు
అందానికీ - మన్నికకూ, పేరొందినది.
ఎవరెస్ట్ నిట్టింగ్ కంపెని
తిరుపూరు (S. I.)

నిర్మల లోనికి రాకుండానే అంది—'లోనికి రావలసిన అక్కర యీనాటితో తీరిపోయింది. అటువంటి తీరు కల్పించుకున్నారు మీరు. ఇన్నాళ్ళనుండీ మీరు చెప్పనేలేదేనాతో-ఆమెను ప్రేమిస్తున్నారని! మీ యిద్దరికీ నా అభివందనాలు. మీ యిరువురి వివాహం శుభసమయం గురించి ఎదురు చూస్తాను... వెళ్తున్నాను.' వడిగా మెట్లు దిగడానికి వుద్యుక్తురాలైంది. నేను నిశ్చేష్టుడనయాను. ఏవో మధుర భావం గురించి మాట్లాడుతుందనుకున్నాను. కాని జరిగింది వ్యతిరేకం. ఆమెను ఆపటానికి ద్వారం వద్దకు వెళ్ళాను. రాధను ప్రేమించటంలేదని పిదపర్చాను మెట్లు దిగుతున్నదల్లా ఆగి వెనక్కు చూసింది-నావైపు. నిర్మల యిలా అంది— 'మీతో చెప్పదామన్న మధురభావం యిదే. మిమ్మల్ని గాఢంగా ప్రేమిస్తున్నాను. కాని యిప్పటి దృశ్యం చూసిన తరువాత నా మనస్సు మార్చుకుంటున్నాను. ఇప్పుడే రాకపోయినట్లయితే, ఆ మధుర భావం మీతో చెప్పి నా జీవిత సుధాసాగరాన్ని హాలాహలంగా చేసుకుని వుండేదాన్ని. కను విప్పు కలిగించారు. ధన్యవాదాలు.'

'నిర్మలా! నన్ను సరిగ్గా అర్థం చేసుకోవటానికి ప్రయత్నించు. ఆమెను నేను ప్రేమించటంలేదు.'

'నన్ను మాయపుచ్చుదామని చూస్తున్నారా? ఆమె, అంటే మీ ప్రియురాలు యిప్పుడన్న మాటలన్నీ వ్యర్థమేనా?... నన్ను మోసపుచ్చకండీ... వెళ్తున్నాను. నిర్మలవడివడిగా అక్కడినుండీ కదలిపోయింది.

నేను గదిలోనికి వచ్చాను. నన్ను అపార్థం చేసుకునే వారేకాని, అర్థం చేసుకునేవారేలేరు. నాకు క్రోధం మితి మీరిపోయింది.

అందరనూ అర్థం చేసుకుని, సుస్వభావంతో మెలిగే సంఘం యికముందు తయారవుతుందని ఆశిస్తూ అటువంటి సుదినం గురించి ఎదురుచూస్తూవుంటాను.

'రాధా! చూశావుకదా నీకళ్ళతో? నిన్ను నేను ప్రేమించటంలేదు. నేనేవో మధురమైన భావాలలో లీనమయి నీవైపు చూసి నవ్వాను. దాన్ని అపార్థం చేసుకున్నావు నీవు. నాకు సన్నిహితం కాబోయే నిర్మలను నానుండి దూరంచేశావు. మరలా నాబాధను రేత్తించావు. వెళ్ళు, ఇంకా చూస్తావేం, వెళ్ళిపో' గట్టిగా అరిచాను. ఆ గర్జన విని రాధ అక్కడినుండి తొలగిపోయింది. నాకు ఏకాంతం కావాలి. ఈ ఆవేదనను భరించలేను. ఎవరి సహాయం లభిస్తే నా జీవితం సుఖమయమవుతుందని వూహించుకున్నానో అది చేజారిపోయింది.

నన్ను అపార్థం చేసుకున్న యీ సంఘం తాలూకా అంతర్గతాన్ని సహించలేను. కిటికీ తలుపులు మూసివేశాను. ద్వారాలు దభేలుమని వేసేశాను. చీకటిలో తడుముకుంటూ వెళ్ళి కుర్చీలో చేరగిలబడ్డాను.

ఇదే (నా) సమాజం! వీరే నన్ను అ(పా)ర్థం చేసుకున్న సంఘంలోని వ్యక్తులు. వేరేకాదు, యిటువంటి వారు దేశంలో కోట్లకొలది సంఖ్యలో వున్నారు. వారి సంస్కరణకై నిరీక్షిస్తాను. భగవంతుడా సంస్కరణలో సమ్మిళితమౌతాడని భావిస్తాను. సంఘంలోనూ సంఘపు వ్యక్తులలోనూ నూతన పరివర్తనను కలుగజేస్తాడని తలంచుతాను.

***